క్లుప్తంగా

కష్టపడి పనిచేస్తే పార్టీలో తప్పక గుర్తింపు



ఉషారాణిని సన్మానిస్తున్న జెడ్పీ సభ్యులు, మండల కన్వీనర్లు

కణేకల్లు: కష్టపడి పనిచేసిన వారికి తప్పక పార్టీలో గుర్తింపు ఉంటుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నారి ఉషారాణి తెలిపారు. కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల నాయకులు, కార్యకర్తలు గురువారం ఆమెను సన్మానించారు. బొమ్మనహాళ్ జెడ్పీ సభ్యురాలు ఎల్.లోకేష్, మండల కన్వీనర్ రామాంజనేయులు, దర్గాహోన్నూరు సర్పంచు శకుంతలమ్మ, కణేకల్లు మండల ఎంపీటీసీలు శరబన్న, గోపాల్, బెణికల్లు మాజీ సర్పంచు జేజేటీ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన బీఎల్వోల శిక్షణ

కళ్యాణదుర్గం: నియోజకవర్గంలోని బూత్ లెవెల్ స్థాయి అధికారులకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం శిక్షణ ప్రారంభమైంది. స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తహసీల్దార్ భాస్కర్ శిక్షణ ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ తొలి రోజు 10న ఒకటో బూత్ నుంచి 45వ బూత్ వరకు, 11న 46 నుంచి 90వ బూత్ వరకు, 14న 91 నుంచి 135 వరకు, 15న 136 బూత్ నుంచి 178 వరకు, 16న 179 బూత్ నుంచి 221 బూత్ వరకు, 17న 222 నుంచి 261 వరకు బీఎల్వోలకు శిక్షణ ఉంటుందన్నారు.

పొరపాట్లు లేని ఓటరు జాబితానే లక్ష్యం

రాయదుర్గంటౌన్: పొరపాట్లు లేని ఓటరు జాబితానే లక్ష్యమని, బీఎల్ఓలు జాతీయ స్థాయి శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగరాజు, ఎలక్షన్ డీటీ సుజాత పిలుపునిచ్చారు. గురువారం జాతీయ స్థాయి బీఎల్ఓల శిక్షణ లో భాగంగా గురువారం స్థానిక డ్వామా హాల్‌లో రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం కణేకల్లు మండలంలోని 50 మంది బీఎల్ఓలు శిక్షణకు హాజరయ్యారు. కణేకల్లు తహసీల్దార్ బ్రహ్మయ్య హాజరయ్యారు. ఈ నెల 16 వరకు 50 మంది చొప్పున శిక్షణ ఉంటుంది.

నిరవధిక సమ్మె నోటీసు

రాయదుర్గంటౌన్: మున్సిపాలిటీల్లో పని చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి నుంచి విధులు బహిష్కరించి సమ్మె చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అన్నారు. గురువారం ఈ మేరకు ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి మున్సిపల్ డీఈ పొరాళ్ల సురేష్ సమ్మె నోటీసు అందజేశారు. మల్లికార్జునతోపాటు ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తిప్పేరుద్ర మాట్లాడారు.

ఎమ్మెల్సీని విమర్శించే స్థాయి లేదు



మాట్లాడుతున్న మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, మాజీ ఎంపీపీ తదితరులు

ఉరవకొండ: శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిని విమర్శించే స్థాయి టీడీపీ నాయకులకు లేదని మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రమణయాదవ్, మాజీ ఎంపీపీ తిప్పయ్య, నాయకులు తిప్పారెడ్డి, రామాంజనేయులు, విజయ్, ఎర్రిస్వామి తదితరులు తెలిపారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. దాదాపు రూ.86 కోట్లతో పీఏబీఆర్ నుంచి ఉదిరిపికొండ వరకు పైప్‌లైన్ వేయించారన్నారు. ఉరవకొండలో ప్రభుత్వాస్పత్రి, కళాశాలలు, రోడ్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ఎమ్మెల్సీ కుటుంబంలో ముగ్గురు శాసనసభ్యులుగా ఉన్నా అప్పట్లోనే శివరామిరెడ్డిని పిలిచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి కూడా ఇచ్చారన్నారు. మరోసారి ఎమ్మెల్సీపై ఆరోపణలు చేస్తే తగిన రీతిలో టీడీపీ నాయకులకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు.

బీజేపీ ఉపాధ్యక్షుడిగా కురుబ నాగరాజు

కణేకల్లు: కణేకల్లు మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా కురుబ నాగరాజును ఆ పార్టీ నియమించింది. బీజేపీ కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మండల కార్యకర్తల సమావేశంలో ఉపాధ్యక్షుడి ఎంపిక నిర్వహించగా అందరూ ఏకగ్రీవంగా బ్రహ్మసముద్రానికి చెందిన కురుబ నాగరాజును ఎన్నుకున్నారు. దీంతో మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా కురుబ నాగరాజును నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ప్రకటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ హిరోజీరావు, కణేకల్లు మండల బీజేపీ అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి, మండల కార్యదర్శి క్రాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి అరుణమ్మ, మాజీ మండల కన్వీనర్ మల్లయ్యచౌదరి పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ మోసాలు వివరిద్దాం

- ఈ స్టాంప్ కుంభకోణంలో ఏనుగు ఎవరో తేల్చండి
- విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య



కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

శెట్టూరు: నియోజకవర్గంలోని ప్రతి గడపనూ తట్టి సూపర్‌సిక్స్‌మోసాలను ప్రజలకు తెలియజేస్తామని మాజీ ఎంపీ,వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహాబలి రైస్ మిల్లు ప్రాంగణంలో ' రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమంతో పాటు పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి తలారి రంగయ్యతో పాటు రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, సీనియర్ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ పార్టీ అనుబంధ సంఘ నాయకులు సమన్వయకర్తను సన్మానించారు.

ఈ స్టాంపుల కేసు పక్కదారి పట్టించేందుకు నాటకం..

కళ్యాణదుర్గం ప్రజలు తలదించుకునేలా ఈ స్టాంప్ కుంభకోణం జరిగిందన్నారు. దానికి కారణం ఎవరో ప్రజలు గుర్తించాలన్నారు. రూ.100ను రూ.లక్ష చేయడం ఎవరి ఘనతో కళ్యాణదుర్గం ప్రజలకు తెలుసునన్నారు. ఇందులో నిందితుడు మీసేవ బాబు ఎలుక అయితే.. రూ. కోట్ల కుంభ కోణంలో ఏనుగు ఎవరో తేల్చాలన్నారు. ఈ విషయాన్ని భవిష్యత్‌లో వదలపెట్టేదిలేదన్నారు. తెల్గీ స్టాంప్‌లో రూ.30 వేల కోట్ల కుంభకోణం జరిగితే ఈ స్టాంప్ కుంభకోణం ఎంత మొత్తమో తేల్చాలన్నారు. ఈ - స్టాంపుల కుంభకోణం కేసును పక్కదారి పట్టించేందుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రోజుకో నాటకం ఆడుతున్నారని రంగయ్య విమర్శించారు.

కొండ, మట్టి, ఇసుక దోపిడీ చేస్తే అభివృద్ధా?

కళ్యాణదుర్గం నియోజవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఇక్కడ ఎమ్మెల్యే గెలిచానని చెప్పుకున్న అమిలినేని సురేంద్రబాబు కొండలను కొల్లగొట్టుతున్నారని, మట్టి, ఇసుకను దోపిడీ చేయడం అభివృద్ధా? అని రంగయ్య ప్రశ్నించారు. నియోజవర్గంలో ఎక్కడ చూసినా 'కళ్యాణి వైన్స్' కనబడుతోందని, తమ పార్టీనేతలకు వచ్చిన మద్యం షాపులను ఎవరు లాక్కున్నారో ప్రజలకు తెలియదా?.. ఎన్నికల ముందు శ్రీమంతుడని చెప్పుకున్నారు.. నేడు కళ్యాణి వైన్స్‌లో ఎంఆర్‌పీ కన్నా రూ.10, రూ. 20 ఎక్కువ తీసుకుంటున్నది ఎవరి జోబులోకి చేరుతోందని ప్రశ్నించారు.

ఆర్డీటీని నాశనం చేశారు...

60 ఏళ్లుగా ఆర్డీటీకి ఏ కష్టం రాలేదు.. కూటమి ప్రభుత్వం వచ్చాక సంస్థకు ఆడ్డంకులు వచ్చాయని రంగయ్య విమర్శించారు. ఆర్డీటీ పరిరక్షణ కోసం పాదయాత్ర చేస్తే, రంగయ్య పాదయాత్ర వ్యర్థమన్నారు. నాలుగు రోజుల్లో ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరణ చేస్తామన్నారు. నెలలు గడుస్తున్నా పట్టించుకోలేదు.. దీనిపై ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడడంలేదన్నారు. ఆర్డీటీని కాపాడుకోలేక పోతే కళ్యాణదుర్గం ప్రజలకు క్షమించరన్నారు.

జగనన్నకు, చంద్రబాబుకు తేడా చెబుదాం..

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు ఇచ్చిన జగనన్నకు, సూపర్ సిక్స్ మేనిఫెస్టో మోసాలతో గద్దెనెక్కిన చంద్రన్నకు తేడాను ప్రజలకు వివరిద్దామని రంగయ్య అన్నారు. కళ్యాణదుర్గంలోని ప్రజలకు జరుతున్న అన్యాయాలపై ప్రతిపక్ష పార్టీగా పోరాటం చేద్దామన్నారు. ఇందుకు అందరు కలిసిరావన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమనాథ రెడ్డి, మండల కన్వీనర్లు ఎమ్మెస్ రాయుడు, గొల్ల హనుమంతురాయుడు, మండల ఉపధ్యక్షుడు అనంతరెడ్డి, ఆనందమూర్తి, వైస్ ఎంపీపీలు ముత్యాలు, చెవుల కిష్టప్ప, జిల్లా పార్టీ అనుబంధ విభాగాల నాయకులు మహాబలి, హరినాథ రెడ్డి, సంధ్యారాణి, మిద్దె సుధాకర్, ఇమాంవలీ, ప్రతాప్ నియోజవర్గ పార్టీ అనుబంధ నాయకులు శెట్టూరు తిప్పేస్వామి, శ్యామ్ సుందర్, ఖాసీం, గిరి ప్రకాష్, లక్ష్మణమూర్తి, నాగేంద్ర, చటాకులు రామాంజనేయులు, కైరేవు రాయుడు, సర్పంచులు గంగాధర, వెంకటేశులు, ప్రకాష్, విరుపాక్షి, ఎంపీటీసీ నరసింహులు, మల్లేష్, మూర్తి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, వీరాంజనేయులు, పాలయ్య, రఫి, హరికృష్ణ, బాబురావు, టైలర్ వన్నూరుస్వామి, లింగప్ప, బచ్చేహళ్లి రాజశేఖర్, మల్లికార్జునప్ప, మండల పార్టీ అనుబంద నాయకులు రామాంజినేయులు, శివప్ప, నవీన్, మాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధించేందుకే అధికారంలోకి వచ్చారు..



మాట్లాడుతున్న తలారి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్: కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజలకు మంచి చేయడానికేనని, కానీ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధించడానికి అధికారంలోకొచ్చినట్లుందని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ సమన్వ యకర్త తలారి రంగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ కన్వీనర్ సుధీర్, మండల కన్వీనర్ గోళ్ల సూరి అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమం పార్టీ నేత మాదినేని ఉమా, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి హాజరయ్యారు. తలారి రంగయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. నియోజవర్గం వ్యాప్తంగా ప్రతి మారుమూల గ్రామానికి సైతం మద్యం సరఫరా చేస్తూ సామాన్యులను బానిసలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొమ్మన్న, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ కాంతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, జిల్లా కార్యనిర్వహ కార్యదర్శి సత్తి, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, మండల కన్వీనర్లు పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎస్ రాయుడు, హను మంతురాయుడు, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మల్లాపురం మల్లి, అశోక్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ సర్వోత్తం, చాపిరి సర్పంచ్ హనుమంతురాయుడు, నాయకులు బోరంపల్లి రామిరెడ్డి, కొడిపల్లి కేశవ్ గౌడ్, షేక్షా, చరణ్, పాతలింగ, కోట వీధి దేవా, బిక్కి హరి, వెంకటేశులు, తిప్పేస్వామి, జాకీర్, అంజి, గోళ్ల మోహన్‌రెడ్డి, మల్లి, కిరీటీ యాదవ్, తిమ్మారెడ్డి, యోగేష్, లాయర్ రామాంజనేయులు, మంజు, శ్రీకాంత్, కాంతమ్మ, జ్యోతి, హరి, మోహన్, జిలాన్, రమేష్, గుబనపల్లి నాగరాజు, పాల్గొన్నారు.

జగన్ ప్రజాదరణతో చంద్రబాబుకు వణుకు

- క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి
- మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి



విస్తృత స్థాయి సమావేశానికి ఏర్పాట్లు పరిశీలిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా మద్దుతు తెలిపేందుకు వచ్చిన జనసందోహాన్ని చూసి సీఎం చంద్రబాబు సహా కూటమి నాయకులు వణికిపోతున్నారని నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మద్దానేశ్వర కళ్యాణమండపంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే నియోజకవర్గ స్థాయి విస్తతస్థాయి సమావేశానికి జరుగుతున్న ఏర్పాట్లను గురువారం వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్, పట్టణ అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, పార్టీ నాయకుడు మురడి మురళీమోహన్‌రెడ్డి, తదితరులతో కలసి పరిశీలించారు. అనంతరం మెట్టు మాట్లాడారు.. నష్టపోయిన మామిడి రైతులకు వైఎస్ జగన్ అండగా నిలిస్తే కూటమి ప్రభుత్వానికి ఇబ్బందేంటని ప్రశ్నించారు. ఈ భూమ్మిద తానే అపారమేధావి అన్నట్టు చంద్రబాబు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోందన్నారు. జగన్ పర్యటన అంటే చాలు.. అడుగడుగునా పోలీసులతో నిర్బంధాలు, ఆంక్షలు ఏమిటని నిలదీశారు. ప్రజాభిమానాన్ని అడ్డుకోవడం ఎవరి తరం కాదన్నారు. ఏడాదికే కూటమి పాలన ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. తల్లికి వందనం అన్నారు? అనేక ఆంక్షలతో పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నారు? తాజాగా జిల్లాకే పరిమితం చేస్తున్నారు. ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అన్నారు? సక్రమంగా అమలు చేయలేక చతికిలపడ్డారని మండిపడ్డారు. ఇలా సూపర్‌సిక్స్ హామీలన్నీ అటకెక్కించారని విమర్శించారు. చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్‌సీపీకే భవిష్యత్తు ఉందన్నారు. దీంతో భూత్ స్థాయి నుంచి పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ పార్లమెంట్ పరిశీలకుడు నరేష్ కుమార్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో .. బాబు ష్యూరి టీ .. మోసం గ్యారెంటీ' పై క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ ఉంటుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

కుక్క దాడిలో గొర్రె పిల్లల మృతి

బొమ్మనహాళ్: మండలంలోని కృష్ణాపురంలో వీధి కుక్క దాడిలో గొర్రె పిల్లలు మృతి చెందాయి. గొర్రెల పోషణతో జీవనం సాగిస్తున్న గ్రామానికి చెందిన రామన్న గురువారం తెల్లవారుజామున గొర్రెలను మేపునకు తీసుకెళుతూ.. పిల్లలను షెడ్‌లోకి వదిలి వెళ్లారు. ఉదయం అటుగా వెళ్లిన వీధి కుక్క షెడ్‌లోకి చొరబడి గొర్రె పిల్లలపై దాడి చేసింది. ఘటనలో 10 గొర్రె పిల్లలు చనిపోయాయి. దాదాపు రూ.70 వేలు నష్టం వాటిల్లినట్లు కాపరి రామన్న వాపోయాడు.

పాఠశాలల్లో తల్లిదండ్రులు,టీచర్ల సమావేశాలు



రాయదుర్గంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గంటౌన్: నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్- టీచర్స్ సమావేశాలను (పీటీఎం) నిర్వహించారు. పట్టణంలోని బీజీ తిలక్ మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే కాలవ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రావు, ఎంఈఓ నాగమణి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కల్లీమఠం మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మెగా తల్లితండ్రుల సమావేశం గురువారం నిర్వహించారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంఈఓ మల్లికార్జున, ప్రిన్సిపాల్ కమలమ్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతనాయక్,డిప్యూటీ ఎంపీడీఓ దాస్, మాజీ సర్పంచ్ కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: పట్టణంలోని స్థానిక ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులు గురువారం మెగా పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మజ ఆధ్వర్యంలో మెగా పీటీఎం మోడల్‌లో కూర్చొని ప్రతిభ చాటారు.

బెళుగుప్ప: మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యా యులు- విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి ఆత్మీ య సమావేశం గురువారం నిర్వహించారు. ఎంఈఓ-2 హరికృష్ణ, ఎస్ఐ శివ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో డాక్టర్ ఎన్‌వీకే రాయల్ మృతి





నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ, సమన్వయకర్త రంగయ్య, పార్టీ నేతలు తిప్పేస్వామి, ఉమా

కళ్యాణదుర్గం: నియోజకవర్గంలో పేదల డాక్టర్‌గా పేరొందిన విశ్రాంత వైద్యుడు ఎన్‌వీకే రాయల్ (79) బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. స్థానిక విద్యానగర్‌లో నివాసం ఉంటున్న ఆయనకు గుండె పోటు రావడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు కళ్యాణదుర్గంలోని ఆర్డీటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన డాక్టర్ ఎన్‌వీకే రాయులుకు భార్య నాగరాజకుమారి, కుమారులు డాక్టర్లు శ్రీకాంత్, శ్రీధర్, కుమార్తె శ్రీసుధలు ఉన్నారు. రాయల్ మృతి పట్ల అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పలువురు డాక్టర్లు నివాళులర్పించారు.

అండగా ఉంటాం...ధైర్యంగా ఉండండి

డాక్టర్ ఎన్‌వీకే రాయల్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, మున్సిపల్ విభాగం కన్వీనర్ ఐ.సుధీర్, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి గురువారం ఉదయం డాక్టర్ రాయల్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బాధితులకు పరామర్శ



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న సమన్వయకర్త రంగయ్య, తిప్పేస్వామి, ఉమా

శెట్టూరు: యాటకల్లులో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి హోటల్ కాలిపోయింది. గురువారం మాజీ ఎంపీ తలారి రంగయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితురాలు మతం రత్నమ్మతో ఘటనపై ఆరా తీశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, పార్టీ మండల కన్వీనర్ ఎంఎస్ రాయుడు, మాజీ ఎంపీపీ రాంభీమప్ప, సర్పంచు ఈరన్న, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి, యూత్ అధ్యక్షుడు లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త దొణస్వామిని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య గురువారం పరామర్శించారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న దొణస్వామిని గూబనపల్లికి వెళ్లి రంగయ్య పరామర్శించి, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు సుధీర్, గోళ్ల సూరి, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, హనుమంతురాయుడు, నాయకులు బిక్కి హరి, అంజి, పాండు, షేక్షా, లాయర్ దాదా ఖలందర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విశా ఫెర్రర్

కళ్యాణదుర్గం: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ఆర్డీటీ మహిళా బ్యాంకుల లక్ష్యమని మహిళా సాధికారత డైరెక్టర్ విశా ఫెర్రర్ అన్నారు. గురువారం స్థానిక ఆర్డీటీ కార్యాలయంలో మహిళా బ్యాంకు ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన విశా ఫెర్రర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థిక స్థితిగతులను గుర్తించి, మరింత ఆర్థిక బలోపేతం చేసేందుకే ఆర్డీటీ మహిళా బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో మహిళలు సంఘాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడిన పరిస్థితుల నుంచి ప్రస్తుతం బ్యాంకుల నిర్వహణ స్థాయికి ఎదగారని కొనియాడారు. ఆర్డీటీ మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌వైడీటీ డైరెక్టర్ నిరంజన్, రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు, ఏరియా సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

సీపీఐ నూతన కమిటీ ఎంపిక

కూడేరు: సీపీఐ మండల కమిటీని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేశవరెడ్డి ఆధ్వర్యంలో గురు వారం ఎంపిక చేశారు. కార్యదర్శిగా బి.నాగేంద్ర, సహాయ కార్యదర్శులుగా అరవకూరు మలరాయుడు, జల్లిపల్లి వన్నూరుస్వామి, సభ్యులుగా అశ్వర్థమ్మ, ధనరాజ్, చిన్న భీమన్న, చిన్న ఓబులేసు, ఆంజనేయులు, కాశీం, వెంకటేశులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా , తాలూకా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు





కళ్యాణదుర్గంలో షిర్డీసాయి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు, వజ్రకరూరులో సామూహిక సత్యనారాయణ వ్రతం

రాయదుర్గంటౌన్: నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయి నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఆషాఢ శుద్ధపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని ఉపేంద్రరెడ్డి పూజలు చేశారు.

రాయదుర్గంటౌన్: మండలంలోని మాల్లాపురం క్షేత్రంలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయం విశ్వమాత ఆశ్రమంలో గురు వారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు.

కణేకల్లు: కణేకల్లు శివారులోని షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు.సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉషారాణి, జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, జిల్లా కార్యదర్శి పాటిల్ చెన్నకేశవరెడ్డి, కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, నాయకులు యంద్రకాయల వన్నూరప్ప, దాసరి శ్రీనివాసులు, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, హళ్లి నాగరాజు, వేమన, హనుమంతులు సాయిబాబాను దర్శించుకున్నారు.

బొమ్మనహాళ్: మండలం వ్యాప్తంగా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.శ్రీధరఘట్ట గురుదత్త ఆలయం, ఉద్దేహాళ్ షిర్డీ సాయిబాబా ఆలయంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పూజలు నిర్వహించారు. మండల కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు ఎల్.లోకేష్, కోటేశ్వరరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లాలుసాబ్, రంగారెడ్డి, రామకృష్ణ, ప్రకాష్‌రెడ్డి, పాటిల్ నాగిరెడ్డి, కోకుర్తి జయరామ్‌రెడ్డి, ఎర్రగుంట కేశవరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, రఘురామ్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: పట్టణంలోని సాయిబాబా ఆలయం, భంభం బాబా ఆలయం, పూర్ణానంద స్వామి ఆశ్రమం, తదితర ప్రాంతాల్లో గురుపౌర్ణమి వేడుకలు గురువారం నిర్వహించారు.

ఉరవకొండ: స్థానిక షిర్డీ సాయినాథుడి ఆలయం, జగదీశ్వరి ఆలయంలో గురుపౌర్ణమి పూజలు గురువారం చేశారు. గురుదత్తాత్రేయుడి సన్నిధిలో విశేష పూజలు చేశారు.

బెళుగుప్ప: మండలంలోని నక్కలపల్లి, బెళుగుప్పలోని షిర్డీ సాయి ఆలయాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. నక్కలపల్లిలో ఉత్సవ విగ్రహంతోనూ, బెళుగుప్పలో స్వామివారి చిత్రపటంతో గ్రామోత్సవం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం ఓంసాయి... శ్రీ సాయి...జయజయ సాయి నామస్మరణతో మార్మోగింది. గురువారం శ్రీసాయి నాథులవారికి, పరిగణ దేవత మూర్తులకు పంచామృతాభిషేకం, చేశారు. పారావిశ్వనాథ్ (చిట్టెన్న), పారా రామ చంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు పేదలు, సాధువులు, పంచాయతీ కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు.

కూడేరు: కూడేరులోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఆలయ ట్రస్టు చైర్మన్ భారతి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా సాగాయి. సాయినాథుని దర్శనం కోసం బారులుతీరారు. ఆలయ కమిటీ అన్నదానం చేసింది.

శాకంబరీదేవి దుర్గాభవాని అమ్మవారు

ఉరవకొండ: స్థానిక బైపాస్ వద్ద వెలసిన దుర్గాభవాని ఆలయంలో ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకొని భారీ సంఖ్యలో అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఉదయం అమ్మవారికి శాకంబరీదేవి విశేష అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి అభిషేకం, మహా మంగళహారతి, కుంకుమార్చన, దీక్షాహోమం నిర్వహించారు. అనంతరం భారీ సంఖ్యలో భారీ ఊరేగింపు నడుమ బోనాలు తీసుకొచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.







వజ్రకరూరులో రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు, ఉద్దేహాళ్‌లో పూజలు నిర్వహిస్తున్న మెట్టు గోవిందరెడ్డి, నాయకులు, రాయదుర్గంలో దత్తమూల మంత్ర హోమం నిర్వహిస్తున్న దృశ్యం